



# గృహ లెక్కల సర్వే మే నెలలో నిర్వహణ



**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30:** చింతూరు డివిజన్‌లో గృహ లెక్కల కార్యక్రమం మే 1 నుంచి ప్రారంభం కానుంది. ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఏ చింతూరు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మే 31 వరకు కొనసాగనుందని అధికారికంగా తెలియజేశారు. ఈ గృహ గణనలో భాగంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలు, గృహ సమాచారం తదితర అంశాలను సేకరించి సెన్సస్ యాప్ ద్వారా డిజిటల్‌గా నమోదు చేయనున్నారు. ఈ సమాచారం ప్రభుత్వానికి అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు రూపకల్పనలో కీలకంగా ఉపయోగపడనుంది. కూనవరం, చింతూరు, వి.ఆర్.పురం, యటపాక మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుంది. గృహ గణనకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం కోసం ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ ఎన్యూమరేషన్ సిబ్బందికి పూర్తి సహకారం అందించి, అవసరమైన సమాచారాన్ని నిజాయితీగా ఇవ్వాలని అధికారులు కోరారు.

# మూడవరోజు కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..



ఆలయం వద్ద భారీ అన్నదాన..



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 30:** కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మూడోవ రోజు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ వద్ద భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉదయం స్వామి వారి చక్రస్థానంకి భారీగా భక్తులు హాజరు అయ్యారు. సాయంత్రం 6నుండి శ్రీవారి శాంతి కళ్యాణం ఆలయం ధర్మ కర్తలు బాలాజీ ఉష ఘనంగా ఏర్పాటు చేశారు.

# ద్వారకాతిరుమల దేవస్థానం పాలకవర్గ ప్రమాణ స్వీకారం.





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 30.** నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. స్థానిక శాసనసభ్యులు మద్ది పాటి వెంకట్రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. పాలకవర్గ అధ్యక్షులు ఎస్ వి సుధాకర్ రావు తో పాటు సభ్యులు 17 మంది ప్రమాణం చేశారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, ద్వారకా తిరుమల దేవస్థానం ఈవోవేంద్ర త్రినాధరావు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రాజు మాట్లాడుతూ నూతన పాలకవర్గ సభ్యులు దేవస్థానం అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలన్నారు. కలియుగ దైవంగా కొలవబడే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో నిత్యం తరలివస్తూ ఉంటారన్నారు. వారికి ఏ రకమైన ఇబ్బందులు కలుగకుండ చూడవలసిన బాధ్యత పాలకవర్గం పైనే ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి అన్నారు.

# పోలవరం జిల్లాలో సెన్సెస్ కార్యక్రమానికి ప్రజల సహకారం అవసరం



కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 30:** పోలవరం జిల్లాలో ప్రతి గ్రామ ప్రజలు జనాభా లెక్కలు (సెన్సెస్) కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ కుటుంబాల వివరాలను ఎన్యుమరేటర్లకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు.

గురువారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, 2026-2027 సంవత్సరానికి సంబంధించిన జనాభా లెక్కలను డిజిటల్ విధానంలో నమోదు చేసే ప్రక్రియకు ఇప్పటికే సిబ్బందికి అవగాహన కల్పించామని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సెన్సెస్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా ప్రజలు ఆన్లైన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఈ నెల 15 నుండి 30వ తేదీ వరకు జరిగిన స్వీయ గణనలో సుమారు 12 వేల మంది తమ వివరాలను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మే 1 నుండి మే 30 వరకు జిల్లాలో 620 మంది ఎన్యుమరేటర్ల ద్వారా ప్రతి ఇంటి వివరాలను నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఇందుకు 107 మంది సూపర్వైజర్లను కూడా నియమించామని తెలిపారు. ఎన్యుమరేటర్లకు అవసరమైన కిట్లు (బుక్, పెన్, టోపీ, ప్యాడ్, ఐడి కార్డు, పెన్సిల్, ఎరేజర్, మార్కర్ తదితరాలు) కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అడవి ప్రాంతాలు అధికంగా ఉన్న జిల్లాలో 248 అన్‌కనెక్టెడ్ గ్రామాలను గుర్తించి, అక్కడ కూడా సెన్సెస్ నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ గ్రామాల్లో ఎన్యుమరేటర్లు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివరాలను సేకరిస్తారని చెప్పారు. రాష్ట్రంలో సెన్సెస్ నిర్వహణలో పోలవరం జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, తహసీల్దార్ సి.హెచ్. బాలాజీ, డిప్యూటీ తహసీల్దార్ పృధ్వీ, జనాభా లెక్కల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10.తరగతి ఫలితాల్లో పంతలశరణ్య,మండల టాపర్,





**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.30:** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ గిరిజన ఆశ్రమపాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. గురు వారంవిడుదలైన,ఎస్.ఎస్.సి.ఫలితాలలోమండలం లోనిసోములగూడెం,గిరిజన ఆశ్రమబాలికల ఉన్నతపాఠశాలోచదువుకున్న, పంతలశరణ్య, మండలస్థాయిలోనే అత్యుత్తమ మార్కులు సాధించి,టాపర్‌గా నిలి చారు.బోర్డ్ ఆఫ్,సెకండరీ ఎడ్యుకేషన్,ఆంధ్రప్రదేశ్,ప్రకటించిన,ఫలితాలప్రకారం శరణ్యకు600మార్కులకు,గాను559మార్కులు సాధించారు.పంతలశరణ్య పట్టుదలతో చదువు కొని,గిరిజన,ఆశ్రమబాలికలఉన్నత పాఠశాలకు, మంచిపేరు,తీసుకురావడంజరిగింది.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండా సునీత మా ట్లాడుతూ పంతలశరణ్య,మొదటినుంచి చదువులో ఎంతో క్రమశిక్షణతోఉండేదని,ఆమెకష్టానికి తగినప్రతి ఫలం దక్కిందని,కొనియాడారు.గతం సంవత్సరం కంటే ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలోఉపాధ్యాయ బృందం కృషి,కూడాఉందని, అన్నారు.అనంతరం మండలస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన,శరణ్యనుమండల విద్యాశాఖఅధికారులు,ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు ప్రత్యేకంగా అభి నందించారు.పంతలశరణ్య విద్యార్థి,మాదిరిగా మిగతా విద్యార్థులుకూడాచదువుకొని,వారివారితల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు,చదువుకొనే,పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని,కోరారు.




# వెదుళ్ళ కుంటలో పర్యటించిన మాజీ మంత్రి వనిత.





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 30.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి తానేటి వనిత గురువారం మండలంలోని వెదుళ్ళ కుంట గ్రామంలో తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాల్ తో కలిసి పర్యటించారు. ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వల్లభనేని సత్యనారాయణ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులు జేష్ట తాతారావు ఇటీవల అనారోగ్యం బారిన పడ్డారు. నాయకులు ఆయన ఇంటికి వెళ్లి తాతారావును పరామర్శించారు. అనంతరం ఆ పార్టీ నాయకులు కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి, జిల్లా నాయకులు కూసం రామ్మోహన్ రెడ్డి, గోపాలపురం పట్టణ అధ్యక్షులు ముల్లంగి శ్యామసుందర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు నాయకులు ముల్లంగి శ్రీనివాసరెడ్డి, యంట్ర ప్రగడ కొండలరావు, పాద్రు ప్రసాద్, గెడ అమ్మన్న బాబు, వారపు శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

